**కులాన్ని వ్యతిరేకించే ఆహార సార్వభౌమాధికార ఉద్యమం ఉండాలి**

ఆగ్రో ఏకాలాజీ నౌ(AN ) అనే వెబ్ పత్రిక కు ఆహార సార్వభౌమాధికార వేదిక సభ్యులైన సాగరి , మురుగమ్మ, కమల, కీ.శే. నూకరాజు , మధు ఇచ్చిన ఇంటర్వ్యూ.

*AN : సాగరి -2013 లో ఏర్పడ్డ FSA నిర్మాణంలో కీలక పాత్ర పోషించారు. FSA గురించి చెప్పండి?*

సాగరి : తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ రాస్తరాలలోని ఆదివాసీ, దళిత, బహుజన ఆహార ఉత్పత్తిదారులైన భూమి లేని వారు, సన్న చిన్న కారు రైతులు, పశు పోషకులు, తిండి ఉత్పత్తి లో లేని పౌరులు కలిసి ర్పాటు చేసిన వేదిక FSA. ఆహారం గురించి, ఆహార న్యాయం కొరకు పోరాడుతూ, అనదు కలిసి ఆలోచించుకునే , ఇచ్చిపుచ్చుకునే, సంఘీ భావం పెంపొందించే వైవిధ్యంగా వుండే వేదిక మాది.

*AN : మురుగమ్మ - మీరు ఆంధ్రప్రదేశ్ లోని ఉమ్మడి చిత్తూర్ జిల్లా లో సావిత్రిభాయి ఫుల్ దళిత మహిళా సంగానికి నాయకులుగా వున్నారు,. భారత దేశ కుల వ్యవస్థ లో దళితులు నిరంతరం వివక్షతకు, అణిచివేతకు గురవుతూ వుంటారు. మీరు FSA లో ఎందుకు సభ్యులయ్యారు?*

మురుగమ్మ: భూముల పై, మేము తినే తిండి పండించే పంట పై, ఏమి తినాలో మా నిర్ణయాధికారం పై ఆధారపడి మా మనుగడ ఉంటుంది. మెజారిటీ దళితులకు భూమి లేదు కాబట్టి దళిత మహిళలకు భూ పోరాటం ప్రధానమైనది. భూమితి పాటు, ఏమి పండించాలో, ఏమి వండుకుని తింటామో మా అధికారమై ఉండాలి. అందుకే సార్వభౌమాధికారం కొరకు మా ఉద్యమం.

*AN : మర్సకోల కమల! మీరు ఆదివాసీ నాయకులు . తెలంగాణ రాష్ట్రం లో జై జంగుబాయి ఆదివాసీ మహిళా సంఘం వ్యవస్థాపకులు. మీరు ఈ కులవ్యవస్థలోకి రారు. మిమల్ని ఆదివాసులుగా అంతర్జాతీయ చట్టాలు క్రింద గుర్తించబడ్డవారు. మీ సంఘం FSA లో ఎందుకు జాయిన్ అయ్యింది?*

కమల: మా ఆస్థిత్వానికి తిండి ప్రధానం. మేము తిండి అని మాట్లాడుతున్నామంటే , మార్కెట్ నుంచి కొని తినే సరుకుగా కాదు , మా వనరులపై, భూమి, అడవి, నీరు పై, మాకున్న సార్వభౌమాధికారం గురించి అని తెలుసుకోవాలి. మా సాంస్కృతిక జీవనానికి, అవసరాలకు మేము పండించే వైవిధ్య పంటలు! విత్తనం పై మా సంపూర్ణ అధికారం దీనికి కేంద్ర బిందువుగా ఉంటుంది. ఇప్పుడు మేము ఈ అధికారాన్ని పూర్తిగా కోల్పోతున్నాము. పత్తి పంట తో ఆదివాసులుగా మేము మా విత్తనం పై, మా తిండి పై మా అధికారాన్ని కోల్పోతున్నాము. మా సంఘం తరుపున మా భూభాగాలలో మా అడియావాసి సమూహాలపై పతి పంట ద్వారా వస్తున్న ప్రభావాలను మేమి శోధించాము. ఈ పంట ఇలాగే కొనసాగితే , మేము మా మా భూములను, మా విత్తనాన్ని ,మా తిండి ని కోల్పోయ్యే ప్రమాదం వుంది.

అందుకే మేము మా మహిళల తో విత్తన కమిటీ లో వేసి సామూహిక విత్తన బ్యాంకు ను నెలకొల్పాము. దీని ద్వారా విత్తన సంరక్షణ తో పాటు విత్తనాలు కావాల్సిన వారికీ ఇవ్వవొచ్చు. అందరం కలిసి మా అధికారాన్ని మా చేతిలోకి తెచ్చు కోవచ్చు. ఇది మేము ఒంటరిగా సాధించలేము. విశాలమైన వేదిక ఆవసరం. FSA ద్వారా ఉద్యమానికి శక్తి , బలం వస్తుంది. దీని ద్వారా భవిష్యత్ తరాలకు అధికారాన్ని , స్వయం పాలన ను అందివ్వగలం.

*AN : నూకరాజు! తూర్పు గోదావరి జిల్లాలో, తూర్పు కనుమల ఆదివాసీ ప్రాంతాలలో 1990 నుంచి ఆహార సార్వభౌమత్వం కొరకు ముఖ్యంగా గిరిజన దీపిక ద్వారా మీ ప్రయాణం మొదలయి మీరు పనులు చేస్తున్నారు. ఈ ఉద్యమంలో ఎందుకు జాయిన్ అయ్యారు?*

నూకరాజు: సగ్గుదుంప,పత్తి, పొగాకు పంటలు, జీడీ మామిడి తోటల తో మా ప్రాతాలను , భూములను కార్పొరేషన్స్ ఆక్రమించుకున్నాయి. మా గ్రామాలలో ఆహార సార్వభౌమాధికార సంఘాలను మేము ఏర్పాటు చేస్తున్నాము. ఈ సంఘాల ద్వారా మా భూములు, అడవులు, పశు సంపదను, మా జ్ఞానాన్ని, విత్తనానికి కాపాడుకునే చర్చలు, ఒక స్థలాన్ని కల్పించే అవకాశం FSA ద్వారా సాధ్యమవుతుంది. యువత, పెద్దలు కలిసి సంభాషించుకునే స్థలం ఏర్పడుతుంది. ఇది చేయకపోతే, మాకు భూమి మీద అధికారం వున్నా మేము బానిసలం అవుతాము. ఈ పోరాటం సుదీర్ఘమయినది.. భవిష్యత్ తరాల నాయకత్వం కొరకు మేమి యువత ను ఆర్గనైజ్ చేస్తున్నాను.

*AN : మధు ! ఆహార సార్వభౌమత్వ వేదిక వ్యవస్థాపకులలో మీరు ఒకరు. ఎందుకు FSA లో జాయిన్ అయ్యారు?*

మధు: ప్రజలకు-ప్రజలకు మధ్య, ప్రజలకు-ప్రకృతికి మధ్య అన్యోన్యమైన సంబంధాలతో జీవించటం, మానవీయ సమాజాన్ని నిర్మించటమే నా దృష్టిలో ఆహార సార్వభౌమత్వం. ఆహార వినియోగదారుడిగా ఆహార ఉత్పత్తిదారులకు అండగా ఉండటం నా కర్తవ్యమ్. మేము కుల సమాజం లో వున్నాము, అలాగే అడియావాసి లు వారి ప్రత్యేక హక్కులతో వున్నారు. వారికీ ఆహార సార్వభౌమత్వం అంటే ఏమిటో తెలుసు. ఈ రోజు భారత దేశం లో నీవు ఏమి తినాలో, ఏమి తినకూడదు అనే చర్చ తీవ్రంగా జరుగుతున్నది. మా ద్వారా ఆహార సంస్కృతి గురించి, ఆహార అలవాట్లు గురించి మాట్లాడుకునే స్థలాలను తెరుస్తున్నాం.

*AN : **ఆహార సార్వభౌమత్వం గురించి రాజకీయ, న్యాయపరమైన కోణాలతో ఇప్పటికే ఎంతో రాశారు, అయితే ఆహార సార్వభౌమత్వానికున్న అంతర్గత భావాలు గురించి తక్కువగా రాశారు. ఆహార సార్వభౌమత్వ ఉద్యమంలో మతం లేదా ఆధ్యాత్మికత పాత్ర ఎలా ఉంటుందని భావిస్తారు?***

సాగరి : బ్రాహ్మణీయ పితృస్వామిక వ్యవస్థ లో జీవిస్తున్నాము. మా కున్న అతి ముఖ్యమైన సమస్య కుల సమస్య. వర్గాన్ని బ్రాహ్మణా వాదం పెంచి పోషిస్తున్నది.పోషిస్తున్నది, దద్దపు 2500 ఏళ్ల నుంచి కుల వ్యవస్థ వేళ్లూనికునేలా చేసింది. ఇదే వాదం మన తిండి అలవాట్లను , కోరికలను నిర్దేశిస్తుంది. బీఫ్ తినటం మంచిది కాదు అనే బ్రాహ్మణీయ పితృస్వామిక శక్తులు శాసిస్తున్నాయి. పారిశ్రామిక మాంస ఉత్పత్తులలో బీఫ్ కూడా ఒకటి. పర్యావరణం వాదనలతో బీఫ్ ను నిషేదించాలని వీరు చెపుతున్న దీని వెనుక భారతీయ సంస్కృతి కి బీఫ్ తినటం విరుద్దం అనే సిద్ధాంతం నిలబడిందని విషయం మనము తెలుసుకోవాలి.

ఆహారం అంటే పప్పులు, ధాన్యాలు, చిరు ధాన్యాలు మాత్రమే కాదు పాలు, మాంసం కూడా సమాజం లో చాల సమూహాలకు ఆహారం కూడా! భారత సమాజాన్ని వెజిటేరియన్ గ మారుద్దామనే విధాన నిర్ణయాలను మేముఎదురిస్తూ వస్తున్నాము. వీటన్నిటి గురించి మాట్లాడుకునే స్థలాలను మేము కల్పిస్తున్నాము. సామజిక, ఆహారం కొరకు పని చేసే ఉద్యమాలలో కూడా మాంసాన్ని ముఖ్యంగా బీఫ్ ను గుర్తించడానికి ఇష్టపడటం లేదు. ఇవి నేటి వరకు ఆహార చరిత్ర ను తెలియ చేయటం లో, సాంస్కృతిక గుర్తింపు లో భాగం అనే విషయాన్ని పట్టించుకోవటం లేదు.

*AN : **ఆహార సార్వభౌమత్వం లో ఆధ్యాత్మికత పాత్ర గురించి దళిత ఉద్యమంగా మీ అభిప్రాయం ఏమిటి?***

మురుగమ్మ: తార తరాలుగా మేము అంటరాని వారీగా , వెలి వేయబడ్డ వారం. తిండి లో కూడా మా పట్ల అంటరాని తనం చూపిస్తారు. ఉదాహరణకు పశువులును మేము వివిధ రకాలుగా ఉపయోగిస్తాం. మేము పశువుల మాంసం తింటాము. పశువులు మాకు శ్రమ లో భాగమవుతాయి, పంట కు ఎరువునిస్తాయి, మాకు ఆహారాన్ని కూడా ఇస్తాయి. పశువు మాసం తింటే దేవుడిని తిన్నట్లు బ్రాహ్మణా వాదం ప్రచారం చేస్తున్నది. గుళ్లో పశువులను రాణిస్తారు, పూజిస్తారు కానీ మమ్మల్ని గుడి మెట్లు కూడా ఎక్క నివ్వరు. మమ్మల్ని పుట్టిన దగ్గరనుంచి అంటరాని వారుగా చూసే ఈ హెచ్చు తగ్గుల అన్యాయ సమాజం మేము బీఫ్ తినకున్న మమల్ని దూరంగానే పెట్టింది. బీఫ్ అనేది మా వారసత్వ సంస్కృతి. బీఫ్ తినటం మా కున్న హక్కు.

మాకు బాబా సాహెబ్ అంబెడ్కర్ ఇచ్చినదే ఆధ్యాత్మికత. విముక్తి పొందటమే మా ఆధ్యాత్మికత. కుల దురన్యాయాలను ఎదుర్కునే దైర్యం, పోరాటానికి శక్తి నిచ్చారు. నాలుగు వర్ణాలుగా దేవుడు శ్రీటించటం మూలంగానే మేము కులం లో పుట్టమని బ్రాహ్మణవాదం చెపుతుంది. ఈ భావనను బద్దలు కొట్టటం, త్రిరస్కరించటం మేము చేయాల్సిన పని. ఒక వేళ దేవుడే కులాలను సృష్టించినపుడు అలంటి మతాన్ని, అలాంటి తప్పుడు ఆధ్యాత్మికత ను తిరసరిస్తాం.

*AN : **ఆదివాసీ ఉద్యమంగా మీ అభిప్రాయం?***

కమల: మేము కుల వ్యవస్థలో లేము, అయినా మేము కూడా బ్రాహ్మణవాడ ప్రభావానికి గురవుతున్నాము. పశువులను మేము మా పొలం పనులకు, రవాణా కు వాడుకుంటాము, సాంప్రదాయంగా ఆదివాసులు బీఫ్ తినే వారు, తింటారు కూడా. ఇప్పుడు మా సంస్కృతి కి బీఫ్ తినటం విరుద్ధం అని బ్రాహ్మణా వాదం చెపుతున్నది. బీఫ్ తినటం మం సంస్కృతిలో భాగం అని, తర తరాలుగా వున్నదని మా యూత్ తో మేము చర్చలు చేస్తున్నాము. మా పండుగలు అన్ని వనరులకు సంబంధిచినవి, అడవికి, భూమికి, పంటకు, మా పశువులకు మధ్య సంబంధం కూడా మాసం తినకూడని, బీఫ్ తినకూడదని ఏ పండుగ చెప్పలేదు. మా ప్రాంతంలో వలసీకరణ ప్రభావం వున్నది. మేము ప్రకృతిని కొలిచే వైవిధ్య పద్ధతులతో మా పై జరుగుతున్న దాడిని ఎదుర్కొంటున్నాము.

మేము వేడుకగా జరుపుకునే పండుగలు మాకు మా భూమి కి వున్నా సంబంధాన్ని తెలియచేస్తాయి. ఉదాహరణకు, సఖ్చిభీమ్ పండుగ తొలకరి కి ముందు చేసుకుంటాం. ఆ నెలలో మేము కాపాడుకుంటున్న విత్తనాలను ఒక దగ్గరకు అందరం కలిసి వేడుక చేసుకుంటాం. అందరు వారి ఇంటి నుంచి ఆహారాన్ని తీసుకువచ్చి ఒక పవిత్ర స్థలం లో తింటాము. వచ్చే సీజన్లో లో ఏ విధానం వెయ్యాలి, ఏ పంట పండించాలి అని మా పూర్వీకుల చరిత్ర చెప్పే గ్రామా పెద్దలు మా అందరికి తెలియ చేస్తారు. గాలి, వాతావరణం, భూమి, భూసారం ఇవన్నీ గమనించే మా జ్ఞానం తో పంట నిర్ణయం చేస్తాము. దున్నే ముందు, నాటే ముందు , పంట వచ్చిన తర్వాత కోసే ముందు అనేక పండుగలు చేసుకుంటాము.

నూకరాజు : ఆదివాసీ తెగలు చాలా వున్నాయి. మా అందరిలో ఒకే లాగా కనపడేది మేము భూమి తో పెట్టుకునే సంబంధం, మొత్తం తిండి చక్రం తో మా జీవన శైలి ఉండ్తుంది. ప్రతిదీ ఆరంభం , ముగింపు ఒక వేడుక తో జరుగుతుంది. ఆహారం అనేది సామూహిక ప్రక్రియ. పండుగలు సంవత్సరం మొత్తం ఉంటాయి. పశువులు మా వ్యవసాయం లో ప్రధాన పాత్ర పోషిస్తాయి. మా పండుగలలో పశు సంపంద కు కృతజ్ఞతలు తెలుపుతాము. మేము నాగలిని, వ్యాసాయ పనిముట్లను కోలుసుకుంటాము. ఆదివాసీ గ ఉండటమే

ఆధ్యాత్మికత. మా భూభాగం లో వుండే సకల జీవరాసులతో, ప్రకృటి తో విడదీయరాని సంబంధం మాకు వుంది. మేము తలుచుకునేది మా భూమితో, మా అడవి తో, మా నీటి తో, మా నీటి తో, మా విత్తనాలతో!!

ఏది ఆధ్యాత్మికత? ఎవరు దేవుళ్ళు ?మాకు మాత్రం అది ప్రకృతి మాత్రమే! ప్రకృతి మాకున్న డైరెక్ట్ సంబంధం. మేము ప్రకృతిని కాపాడితే , ప్రకృతి మమ్మల్ని కాపాడుతుంది. ప్రకృతి లో దైవం వుంది, మా అంతర్గత జీవితాన్ని ప్రకృతి నిర్ణయిస్తుంది. అందుకే మమ్మల్ని మేము కాపాడుకోవాలి. పనటలు మనుషులను దూరం చేస్తే, మనుషులు ప్రకృతిని దూద్రం చేసుకుంటే, దైవత్వం కూడా మనుషులనుంచి దూరం అవుతుంది. మా ఆదివాసీ సంస్కృతి లో , అడవి నుంచి సేకరించే తిండి లో, పంట నుంచి వచ్చే తిండి లో మా అంతర్లీనంగా జీవితం ఉంటుంది. అదే ఆధ్యాత్మికత .. భూమికి, మా భూభాగానికి , మాకు వున్నా సంబంధం.

మా ఆదివాసీ జీవితాలను బ్రాహ్మణీయ మతం ఆక్రమిచుకునే రోజుకు చేరుకున్నాం. దీనికి తోడు కార్పొరేట్ పీచబడి మా జీవితాలను, మా ప్రాకృతిక సంబంధాలను చిన్నభిన్నం చేస్తున్నది. మా భవిష్యత్ తరాలు ఏమై పోతాయనే ఆలోచన నన్ను దిగాలుగా చేస్తున్నది. అందుకే మేము ఆర్గనైజ్ చేస్తున్నాము. మేము ఎవరం ? మా ఆధ్యాత్మికత ఏమిటి? మేము ఇది పునరుద్ధాటించక పొతే మేము ఆదివాసీలుగా మిగలం, మేము ఆదివాసితత్వాన్ని కోల్పోతాము.

*AN :**మధు, సాగరి లకు! దీని పై మీ అభిప్రాయం ఏమిటి?***

*సాగరి :*FSA అన్ని సమూహాలను ఒక దగ్గరికి చేరుస్తుంది. దళిత్, అడియావాసి, బహుజన్ సమూహాలు , ముస్లిం , ఇతర మైనారిటీ మతానికి చెందిన సమూహాలు ఒక దగ్గరికి తీసుకు వస్తుంది. మేము కలిసినప్పుడు మేము చర్చిస్తాము.నేర్చుకుంటాము, మేము వేడుకలు చేసుకుంటాము. మేము కలిసినప్పుడు మా అంతర్గతంగా వున్నా భావాలు బయటకు తెస్తాము. మేము కలిసినప్పుడు అందరం కలిసి కాచీరు చేసుకుంటాం లేదా తేయడుంగ్ జరుపుకుంటాము. సవర సమూహం లో తేయడుంగ్ అనేది మనిషి మనిషి కి మధ్య సంభాషణ, మనిషి కి బీవారి పూర్వీకుల మధ్య వుండే సంభాషణ. పెద్దలు మనతో వారి జీవిత జ్ఞానాన్ని పంచుకున్నట్లుగా ఉంటుంది. మా కలయిక లోనే సంఘీభావము వుంది, ఆనందం వుంది, హాస్యం వుంది, సరదా వుంది,ప్రశాంతత వుంది.

3

**AN:** ***జెండర్ కోణం లో మీ ఉద్యమం అనుసరించే భావాన్ని ఏ విధంగా చూస్తారు?***

మురుగమ్మ; ముందు నా గురించి చెపుతాను.. నేను దళిత మహిళను.ఈ రోజు మన సమాజాన్ని చుస్తే అన్నీ కుటుంబం చుట్టూ తిరుగుతూ ఉంటాయి. కుటుంబం లో భర్త, భార్య వుంటారు. అసమానత అనేది కుటుంబం నుంచే మొదలవుతుంది. పని లో, వేతనం లో, ఎవరు ఏది తినాలి అనే విషయాలు నిర్ణయించబడతాయి. అణుడికే మా సంఘం,FSA లో ముందు మహిళలతో చర్చలు ప్రతి స్థాయి లో చేస్తాము. కుటుమ్బమ్ గురించి, పంటలు గురించి, ఏ పంట వేయాలి, ఏ విత్తనం కాపాడాలి అనే నిర్ణయాలు గురించి చర్చిస్తాం. అడా , మగ ఇద్దరికీ సమాన వేతనం కావాలని చరచ్లు జరుగుతాయి. తింటాం లో కూడా మహిళలు ఇంట్లో ఆహారం ఎంత లభిస్తుంది, అందరు తిన్నాక కాకుండా అందరితో సమానంగా తింటాం గురించి చర్చిస్తారు , నిర్ణయాలు తీసుకుంటారు. జెండర్ సమానత్వం మా ఉద్యమంలో ఒక కీలక మైన భాగం.

కమల: మా సమాజం లో చారిత్రికంగా అడా, మగ మధ్య సమానత్వం ఉండేది. అందరికి సమానమైన తిండి దొరికేది. సమానత్వపు విలువలు స్పష్టంగా కనపడేవి. బ్రాహ్మణీయ సంస్కృతి మా ప్రాంతాల్లో పాకి పోయింది. మా సమాజం లో కూడా ఇప్పుడు అసమానత్వ పోకడలు కనపడుతున్నాయి. మా సంగం లో సమానత్వం గురించి, ఇప్పుడున్న వాస్తవ పరిస్థితులు గురించి చర్చిస్తున్నాము. ఏ శక్తులు ద్వారా ఇవి జరుగుతున్నాయి? ఎవరికీ లాభం? ఎవరికీ నష్టం ? మేము చర్చిస్తాము. స్వయం విమర్శ ద్వారా సామూహిక విశ్లేషణ చేసుకుంటాము. జెండర్ సమానత్వం గురించి మేమనధర్మ కలెక్టివ్ గ నిర్ణయాలు తీసుకోగలుగుతున్నాము. మహిళా సంగానికున్న శక్తి, FSA బలం కూడా మహిళలను ఆర్గనైజ్ చేయటం ద్వారానే వస్తుంది.

నూకరాజు: కొండపోడు వ్యవసాయం లో అడా, మగ సమానంగా కలిసి పని చేస్తారు, సమానంగా శ్రమ పంచుకుంటారు. మా ఆదివాసీ సమాజం లో అందరం కలిసి తింటాము. కల్లు కూడా సమంగా పంచుకుంటాము. మా తిండి లో కల్లు ముఖ్యమైన భాగం. వ్యవసాయం సరుకుగా మారటం తో మా సమూహాలపై కూడా దాడి మొదలయ్యింది. మా ప్రాతం లో పితృస్వామ్యం తిష్ట వేసింది. ఒక పక్క బ్రాహ్మణవాదం , ఇంకో పక్క కార్పొరేట్ వ్యవసాయం. ఇవి రెండు కూడా పితృస్వామ్యాన్ని పెంచి పోషించేవి. వీటి మూలంగా ఆదివాసీ సమాజంలో కూడా ఈ అసమానతలు నెలకొంటున్నాయి.

సాగరి: ఇలాంటి పరిస్థితులకు భారతదేశంలో మహిళలు ఎందుకు తిరుగుబాటుచేయటంలేదు? పారిశ్రామిక, దోపిడీ చేసే కార్పొరే వ్యవసాయానికి మహిళలు అత్యంత శ్రమ దోపిడీకి గుర్వాటున్నారు. వారే

మొత్తం బరువును మోస్తున్నారు. దళిత, ఆదివాసీ, ఓబీసీ మహిళల శ్రమదోపిడి మీద ఈ రోజు వ్యవసాయం నడుస్తున్నది. ఇంటిలో, చేలో దోపిడీకి గురవుతున్న మహిళలు వారి ఆరోగ్యాన్ని పానం గ పెడుతూ పోషకాహార లోపం తో జీవిస్తున్నారు. వారిని తిరుగుబాటు చేయనీయకుండా బ్రాహ్మణీయ వ్యవస్థలు కట్టడి చేస్తున్నాయి. మా ఉద్యమం ఆహారం కోసమే మాత్రమే కాదు, అధికారం కొరకు, సామజిక న్యాయం కొరకు కూడా! కుల, జెండర్ దృక్పధం లో ఇవన్నీ మామూలే అనే భావన, హింస అనేది ఎల్లప్పుడూ ఉండేదే అనే అనే భావనను ఎలా తిరస్కరించాలి? దేవుడు ఇచ్చిన బతుకు లేదా మన ఖర్మ , మార్పు అసమ్భవం అనే భావవ్యాప్తి నుంచి విముక్తి కొరకు మా వేదిక పనిచేస్తుంది కుల వ్యవస్థ దేవుడు సృష్టించి కాదు, మనుషులు ఇతర మనుషులను బానిసలుగా మార్చే వ్యవస్థ అని, మహిళలను కంట్రోల్ చేయటం ద్వారా తార తరాలుగా ఈ హెచ్చు తగ్గుల కుల ష్తవస్థ ను స్థిరీకరించవచ్చనే భావజాలం గురించి మా వేదిక లో చర్చలు జరుగుతాయి. మేము నడిపే పాపులర్ ఎడ్యుకేషన్ లో ఇవన్నీ చర్చకు పెడుతాం. అణిచివేత కు గల కారణాలు వెదకకుండా , తిండి గురించిగురించి మాత్రమే పనిచేస్తే విముక్తి లభించదు. ఈ విషయాలు వేదిక లోని నాయకులూ, యువత, మహిళలకు మా ఎడ్యుకేషాన్ ద్వారా అవగాహన చేసుకుంటాము.

***AN : ఆదివాసీ వేడుకలలో, పండుగలలో మహిళలు కు ప్రత్యేకమైన పాత్ర ఉందా?***

కమల: తర తరాల నుంచి మహిళలు విత్తన సంరక్షకులు. విధానాన్ని సెలెక్ట్ చేయటం లో, వాటిని  శుభ్రపరిచి , భద్రపరచటం లో ఆదివాసీ మహిళలకున్న జ్ఞానం అపారమైనది. మా పెద్దల నుంచి జ్ఞానం మాకు వచ్చింది. అమావాస్య రోజు విత్తనం కుండలో లేదా బుట్టలో పెట్టాలి అనే జ్ఞానం మా పెద్దల నుంచి మాకు వచ్చింది. ఇలా చేస్తే విత్తనం ఈ పురుగు తినదని మాకు చెప్పారు. అదే పున్నమి రోజు భద్రపరిస్తే విత్తనం పాడు అయ్యే అవకాశాలు ఎక్కువ అని వారి అభిప్రాయం.

సాగరి : పెద్దల జ్ఞానానికి శాస్త్రీయత వుంది పున్నమి లో అసముద్రం లో ఆటు పోటీలు ఎక్కువగా ఉంటాయి.చంద్రుని ఆకర్షణశక్తి  కూడా  ఎక్కువ, తేమ ఎక్కువగా వుంటుంది. అందురు పెద్దలు ఇవి వారి అనుభవం తో చెప్పే జ్ఞానం లో శాస్త్రీయత వుంది.

కమల: మా పండుగల ద్వారా జ్ఞానం ఒక తరం నుంచి ఇంకో తరానికి పంచుకునే అవకాశం ఉంటుంది. కర్రపాలెం పండుగ అప్పుడు మా పశువులను ఊరి సరిహద్దు దగ్గర వుంచుతాము. ఊరిలో అందరి సామూహికంగా వేడుక చేసుకుంటాము. గ్రామాన్ని మరో గ్రామానికి వుండే సరిహద్దులు  మా పిల్లలకు తెలుస్తుంది. గ్రామాల మధ్య సరిహద్దుల ద్వారా ఒకరికొకరం సహజీవనం చేయటానికి తోడ్పడుతుంది.